RNI NO : TELTEL/2023/88524

మెదక్ టుడే
దిన పత్రిక

ఎడిటర్ : సిహెచ్. శివకుమార్  సంపుటి : 04  సంచిక : 226
శనివారం, ఆగస్టు 01, 2026 , పేజీలు - 4  వెల : 2/-

**మంచిమాట**

నీ తప్పును ఈరోజు
కప్పిపుచ్చుకున్నంత
మాత్రాన, రేపటి దాని
పర్యవసానాన్ని
తప్పించుకోలేవు.

## పెట్టుబడులకు అత్యంత
# సురక్షిత రాష్ట్రం తెలంగాణ

### : సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, జులై 31 :** హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి పెట్టుబడి కేంద్రంగా తీర్చిదిద్దుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. టోక్యో, న్యూయార్క్‌తో పోటీ పడే తెలంగాణ తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈరోజు (శుక్రవారం) మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సీఐఐ నార్తర్న్ రీజినల్ కౌన్సిల్ ప్రతినిధులు సమావేశమయ్యారు. ఈ సమావేశానికి సీఎం సలహాదారు రామకృష్ణారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడారు. పెట్టుబడులకు అత్యంత సురక్షిత రాష్ట్రం తెలంగాణ అని ఉద్ఘాటించారు. రండి... తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి అని పిలుపునిచ్చారు. 2047 నాటికి తెలంగాణ రైజింగ్ చేయడమే తమ ప్రభుత్వ ధ్యేయమని వ్యాఖ్యానించారు. దేశ జీడీపీలో తెలంగాణ వాటాను పదిశాతానికి పెంచడమే మా లక్ష్యం..దేశ జీడీపీలో తెలంగాణ వాటాను పదిశాతానికి పెంచడమే తమ లక్ష్యమని సీఎం పేర్కొన్నారు. 2037 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను మారుస్తామని చెప్పుకొచ్చారు. పాలసీ పెరాలసిస్ తెలంగాణలో లేదని అభిప్రాయపడ్డారు. మంచి విధానాలు ఏ పార్టీవైనా కొనసాగిస్తామని స్పష్టం చేశారు. మోడల్‌తో తెలంగాణను అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. 360 కిలోమీటర్ల రీజినల్ రింగ్ రోడ్డును పారిశ్రామికంగా విస్తరణ చేస్తున్నామని చెప్పుకొచ్చారు. భారత్ ఫ్యూచర్ సిటీ -- మచిలీపట్నం 12 లేన్ల రహదారిగా విస్తరిస్తున్నట్లు వివరించారు. జప్తుఅఖు ౹శ్రీబం ాఅవ వ్యూహంలో తెలంగాణ కీలకమని వెల్లడించారు. తయారీ, సేవలు, వ్యవసాయ రంగాల్లో భారీ పెట్టుబడులకు ఆహ్వానిస్తున్నామని తెలిపారు.

## తెలంగాణలో వారందరికి
# కొత్తగా పింఛన్లు..

### - సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు




**హైదరాబాద్, జులై 31:** తెలంగాణలో కొత్త పింఛన్ల కోసం ఎదురు చూస్తున్నవారికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తీపికబురు చెప్పారు. రాష్ట్ర ంలో చేయూత పథకం కింద కొత్త పింఛన్లను ఆగస్టు 15 నుంచి పంపిణీ చేయాలని సూచి ంచారు. సీఎం రేవంత్ పంచాయతీరాజ్, గ్రామీ ణాభివృద్ధి శాఖపై మంత్రి సీతక్కతో సమీక్షలో పాల్గొన్నారు. వెంటనే అర్హుల గుర్తింపు ప్రక్రియను చేపట్టా లని.. రాష్ట్రవ్యాప్తంగా వితంతువులు, ఒంటరి మహిళలు, నేత, గీత కార్మికులు, తలసే మియా, సికిల్‌సెల్ ఎనీమియా బాధ్నితలకు పింఛన్లు ఇవ్వాలని ఆదేశించారు. ఒకవేళ పింఛన్ తీసుకునే దివ్యాంగులు చనిపోతే.. వారి భార్యలకు వెంటనే పింఛన్ ఇవ్వాలన్నారు. తెలంగాణ మహిళలకు పంపిణీ చేసే ఇందిరమ్మ చీరలు ఆకట్టుకునే డిజైన్లతో, నాణ్యంగా ఉండాలని సూచించారు సీఎం. నాణ్యత, రంగుల విషయంలో రాజీపడొద్దని.. డిజైన్ల కోసం ఎన్ఐఎఫ్‌టీ విద్యార్థుల సేవ ల్ని వినియోగిం చుకోవాలన్నారు.రాష్ట్రంపై ఎల్‌నినో ప్రభావం ఉందని.. పల్లెల్లో తాగు నీటి సరఫ రాకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు సూచించారు.

## ఫార్ములా-ఈ రేస్ కేసు..
### 25వ తేదీకి విచారణ
# వాయిదా



**హైదరాబాద్, జులై 31 :** ఫార్ములా-ఈ రేస్ కేసు విచారణలో భాగంగా నాంపల్లి ఏసీబీ కోర్టులో ఈరోజు(శుక్రవారం) విచారణ జరిగింది. ఈ విచారణకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కి ంగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు హాజరయ్యారు. ఏసీబీ కోర్టు నోటీసులతో తొలిసారిగా విచారణకు కేటీఆర్, ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి హాజరయ్యారు. ఫార్ము లా-ఈ రేస్ కేసులో ఇప్పటికే ాజదీ చార్జ్‌షీట్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.

# రేషన్ కార్డుదారులకు బంపర్ బొనంజా
# ఈకేవైసీ గడువు పొడిగింపు



**హైదరాబాద్, జులై 31:** హైదరాబాద్ నగరంలో రేషన్ కార్డు దారులకు రాష్ట్ర ప్రభుత్వం ఒక శుభవార్త చెప్పింది. రేషన్ కార్డుకు సంబంధించి ఈ కేవైసీ ప్రక్రియ నేటితో ముగియనున్న క్రమ ంలో, ఇప్పటికీ ఈ కేవైసీ చేసుకోని వారి కోసం మరో కీలక నిర్ణయం తీసుకుంది. నగ రంలో కొనసా గుతున్న భారీ వర్షాలు, ప్రత్యేక ఓటర్ జా బితా సవరణను దృష్టిలో పెట్టుకొని రేషన్ ఈకేవైసీ చేసే గడువును మరో నెల పాటు పొడిగిస్తున్నట్లు వెల్లడించింది.రేషన్ ఈకేవైసీ గడువు పొడిగింపుఆగస్టు 31వ తేదీ వరకు లబ్ధిదారులు రేషన్ ఈకేవైసీని పూర్తి చేసుకోవాలి. ఇక ఈ విషయాన్ని చీఫ్ రేష నింగ్ అధికారి రాజిరెడ్డి వెల్లడించారు. ఆ గస్టు 31వ తేదీలోగా ప్రక్రియ పూర్తి చేసుకోవాలని ఆయన కీలక సూచన చేశారు. వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులను తగ్గించడం, వేగవంతంగా ఈ కేవైసీ ప్రక్రియను పూర్తి చేయడం లక్ష్యంగా తాము ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.మూడు నెలల రేషన్ ఒకేసారిఅలాగే రేషన్ పంపిణీ విషయంలో కూడా కీలక నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొ న్నారు. ఆగస్టు 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు లబ్ధిదారులు ఆగస్టు, సెప్టెంబర్, అక్టో బర్ నెలలకు సంబంధించిన మూడు నెలల రేషన్ బియ్యాన్ని ఒకేసారి తీసుకోవచ్చని పేర్కొన్నారు. ప్రతినెల రేషన్ దుకాణాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఒకేసారి మూడు నెలల కోటాను తీసుకువెళ్లే సౌలభ్యం కలిగిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కేవైసీ పూర్తి చేయకపోతే భవిష్యత్తులో నష్టరేషన్ కార్డు దారులు తమ సమీపంలోని చౌక ఆయన సూచించారు.



### ఆగస్టు చివరలో ఇందిరమ్మ టవర్స్
## నిర్మాణాలకు శ్రీకారం

### : మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, జులై 31:** ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాలకు ఆగస్టు చివరి వారంలో శ్రీకారం చుడతామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. క్యూర్ ఇందిరమ్మ టవర్స్ టెండర్ ప్రక్రియ ప్రారంభం చేస్తామ న్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లా డుతూ.. తొలి విడతలో 16 అసెంబ్లీ నియోజ కవ ర్గాల్లో ఇళ్ల నిర్మాణం చేపడతామని తెలి పా రు. మరో 4 నియోజకవర్గాల్లో స్థలాల గుర్తిం పు పూర్తయిందని చెప్పారు. లక్ష ఇందిరమ్మ ఇళ్ల ని ర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘా టిం చారు. ఆగస్టు 10వ తేదీ అవకాశం లేదన్నారు.

### 6 నెలలుగా సాగుతున్న ఇరాన్ ఘర్షణ..
# ట్రంప్ తీవ్ర ఆగ్రహాం!



**వాషింగ్టన్ జులై 31:** ఇరాన్‌తో సైనిక ఘర్షణలు 6వ నెలకు చేరుకున్న నేపథ్యంలో, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర అసహనంతో ఉన్నారని అంతర్జాతీయ మీడియా అంటోంది. యుద్ధాన్ని ముగించి ఇరాన్‌ను చర్చలకు తీసుకు రావడంపై ట్రంప్ ముఖ్య సలహాదారుల మధ్య తీవ్ర వ్యూహాత్మక భేదాభిప్రాయాలు నెలకొనడమే ఇందుకు కారణమని చెబుతున్నాయి.ఎన్‌బీసీ న్యూస్ కథనం ప్రకారం, ట్రంప్ ఇరాన్‌ను చాలా త్వరగానే లొంగదీసుకుని ఒప్పందానికి ఒప్పించవచ్చని భావించారు. కానీ ఈ యుద్ధం నెలల తరబడి కొనసాగుతుండటం ఆయనను తీవ్ర ఒత్తిడికి గురిచేస్తోంది. 'ఇరాన్‌ను ఒప్పందానికి ఒప్పించడం ఇంత కష్టమని ట్రంప్ ఊహించలేదు. యుద్ధాన్ని ముగించే దిశగా ఎలాంటి స్పష్టమైన సుదీర్ఘ వ్యూహం యంత్రాంగం వద్ద లేదు' అని ట్రంప్ అత్యున్నత సహచరుడు వ్యాఖ్యానించినట్టుగా సదరు కథనాలు పేర్కొం టున్నాయి. ఈ యుద్ధాన్ని చాలా కాలం పాటు పొడిగించాలనే ఆలోచన ట్రంప్‌కు ముందే లేదని, అయితే ప్రస్తుతం పరిస్థితి ఆయన నియంత్రణ వెల్లడించాయి.

# అందుబాటులోకి ఫ్యామిలీ సర్టిఫికెట్ సేవ..
## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటన



**హైదరాబాద్, జులై 31:** తెలంగాణ ప్రజలకు ప్రభుత్వం కొత్త సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. రాష్ట్రంలో ఫ్యామిలీ సర్టిఫికెట్ జారీ ప్రక్రియ ప్రారంభమైందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. ఇకపై కుటుంబ సభ్యుల సమా చారం.. వారి పూర్తి వివరాలతో కూడిన ఫ్యామిలీ ధ్రువప త్రాలను తహశీల్దార్ కార్యాలయాలు, మీ సేవా కేంద్రాల ద్వారా పొందవచ్చని తెలిపారు. కుటుంబ వివరాలను అధికారికంగా ధ్రువీక రించుకునేందుకు ఈ సర్టిఫికెట్ ఎంతో ఉప యో గపడుతుందని పేర్కొన్నారు. ప్రజలు తమ కుటుంబ సమాచా రానికి సంబంధించి అవ సరమైన సందర్భాల్లో ఈ ధ్రువపత్రాన్ని వినియోగిం చుకోవచ్చని చెప్పారు.ఫ్యామిలీ సర్టిఫికెట్ అన్ని చోట్ల చెల్లుబాటు అవుతుందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ప్రభు త్వ పథకాలు, వివిధ అధికారిక అవసరాలు, కుటుంబ వివరాలను సమర్పి ంచాల్సిన సందర్భాల్లో ఈ ధ్రువపత్రం కీల కంగా మారనుందని తెలిపారు. ఇప్పటివరకు కుటుంబ వివరాల ధ్రువీకరణ కోసం ఎదురయ్యే ఇబ్బందులను తగ్గిం చడంతో పాటు, ప్రజలకు సులభంగా సేవలు అందిం చాలనే ఉద్దేశంతో ఈ ప్రక్రియను ప్రారం భించినట్లు వెల్లడించారు. తహశీల్దార్ కార్యా లయాలు, మీ సేవ కేంద్రాల్లో అందుబాటులో ఉన్న ఈ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు.

# 'మోదీ జీ.. మీ రాక కోసం ఎదురుచూస్తున్నాం'

### : సీఎం చంద్రబాబు



**అమరావతి, జులై 31:** ఉత్తరాంధ్ర అభివృద్ధిలో కీలక మైలురాయిగా నిలవనున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. విజయనగరం జిల్లా భోగాపురం మండలంలో నిర్మితమైన ఈ విమానాశ్రయాన్ని రేపు(ఆగస్టు 1న) ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించనున్నారు. 'రేపు భోగాపురం ఎయిర్‌పోర్టును ప్రారంభిస్తున్నాం' అంటూ ఏపీ పర్యటనపై ఎక్స్‌లో ప్రధాని పోస్ట్ చేశారు. ఉత్తరాంధ్రకు మౌలిక సదుపాయాల కల్పనలో కీలక అడుగు పడుతోందని చెప్పారు.ప్రధాని పోస్ట్‌ను ట్రాక్ చేస్తూ సీఎం చంద్రబాబు రీ పోస్ట్ చేశారు. 'ఉత్తరాంధ్ర టేకాఫ్‌కు సిద్ధంగా ఉంది... మీ రాక కోసం ఎదురుచూస్తున్నాం మోదీ జీ' అంటూ పోస్టు చేశారు. ఉత్తరాంధ్ర కలలకు రెక్కలొచ్చాయని, ఉత్తరాంధ్రకు గేట్‌వేగా భోగాపురం ఎయిర్‌పోర్టు నిలుస్తుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఇక, ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొననున్నారు.మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన నేపథ్యంలో విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లో విస్తృత భద్రతా ఏర్పాట్లు చేశారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి భారీ సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉండటంతో ట్రాఫిక్, భద్రత, ప్రజా సౌకర్యాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్ర మణిహారమని, విమానాశ్రయం రాకతో ఉత్తరాంధ్రకు పెట్టుబడులు వస్తాయని కూటమి నేతలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రధాని రాక సందర్భంగా 7 వేల మంది పోలీసులతో భద్రతను కట్టుదిట్టం చేశారు.

# మెదక్ జిల్లాకు అండర్-19 ఎస్‌జీఎఫ్ఐ సెక్రటరీని నియమించాలని డీఐఈఓకు వినతిపత్రం

**మెదక్ టుడే జూలై,31,మెదక్ జిల్లా ప్రతినిధి పి. దుర్గేష్ గౌడ్**



మెదక్ జిల్లాకు అండర్-19 ఎస్‌జీఎఫ్ఐ జిల్లా సెక్రటరీని తక్షణమే నియమించాలని కోరుతూ తెలంగాణ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు శుక్రవారంజిల్లా విద్యాశాఖ అధికారి (డీఐఈఓ)కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగావారు. మాట్లాడుతూ,రాష్ట్ర పునర్విభజన అనంతరం సిద్దిపేట,సంగారెడ్డి జిల్లాల్లో అండర్-19 ఎస్‌జీఎఫ్ఐ జిల్లా సెక్రటరీలను నియమించి క్రీడా కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ,మెదక్ జిల్లాలో ఇప్పటివరకు సెక్రటరీని నియమించకపోవడం వల్ల క్రీడా కార్యకలాపాల నిర్వహణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆరోపించారు.ఎస్‌జీఎఫ్ఐ నిబంధనల ప్రకారం అర్హత కలిగిన ప్రభుత్వ ఫిజికల్ డైరెక్టర్ లేదా ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయుడిని మెదక్ జిల్లా అండర్-19 ఎస్‌జీఎఫ్ఐ సెక్రటరీగా వెంటనే నియమించాలని కోరారు.విద్యార్థుల క్రీడా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈవిషయంపై తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు జిల్లా కార్యదర్శి మధు,రాష్ట్ర కార్యదర్శి మాధవరెడ్డి,సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు విజయ్ కృష్ణ,గజేంద్రుల నర్సింలు,బసవరాజ్,కృష్ణ, శోభ,శృతి,గీతతో పాటు పలువురు ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వివక్ష వద్దు సమానత్వం ముద్దు ఎమ్మార్వో పిలుపు

**- కులం పేరుతో దూషిస్తే కఠిన చర్యలు**




**చేగుంట జులై 31 మెదక్ టుడే న్యూస్**

చేగుంట మండలం బోనాల గ్రామంలో సివిల్ రైట్స్ కార్యక్రమం చేగుంట ఎమ్మార్వో బాల్ లక్ష్మి ఆదేశాల మేరకు బోనాల గ్రామంలో రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సివిల్ రైట్స్ కార్యక్రమం నిర్వహించారు, వారు మాట్లాడుతూ ఎస్సి కులస్తులను ఎవరైనా కులం పేరుతో దూషించిన గుళ్ళల్లోకి రాకుండా అడ్డుపడిన వారిపైన ఎస్సీ ఎస్టీ అట్రాసిట్ కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపడం జరుగుతుందన్నారు, గ్రామంలో ఎవరైనా కులాంతర వివాహాలు చేసుకున్నట్లయితే వారికి ప్రభుత్వం తరఫున 50 వేల రూపాయలు నగదు చెల్లిస్తుంది, విదేశాలలో చదువుకోవాలని ఉండి ఆర్థిక స్తోమత లేకుంటే వారి కొరకు ప్రభుత్వం (2) లక్షలు ప్రభుత్వం ఇవ్వనుంది, అలానే గ్రామాలలో పట్టణంలో అందరు కలిసిమెలిసి ఉంటూ కుల మత భేదాలకు అతీతంగా ఉండాలని వారు కోరారు, ఈ కార్యక్రమంలో చేగుంట మండల్ ఎమ్మార్వో కార్యాలయ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, చేగుంట ఎస్సై (2) బిక్య నాయక్, ఎస్సీ హాస్టల్ వార్డెన్ రమేష్, గ్రామ సర్పంచ్, గ్రామ పాలన అధికారి పోచయ్య, పంచాయతీ సెక్రెటరీ గ్రామ పెద్దలు అంగన్వాడి టీచర్, ఆశా వర్కర్, గ్రామ ప్రజలు మహిళలు, యువకులు పాల్గొన్నారు,

# నిరుపేదలకు మెరుగైన వైద్యం అందాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**
**- మెదక్,జూలై,31,నిరుపేదలకు మెరుగైన వైద్యం అందాలి**
**-జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**

**మెదక్ టుడే జూలై,31,మెదక్ జిల్లా ప్రతినిధి** పి. దుర్గేష్ గౌడ్ నిరుపేదలకు మెరుగైన వైద్యం అందాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు.శుక్రవారం మెదక్ పట్టణంలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.రోగుల గదులను, వంట గదులను ,భోజన శాలను పరిశీలించారు. రోగులతో ముచ్చటించారు. వైద్య సేవలపై ఆరా తీశారు. వైద్యుల అటెండెన్స్ ను చూశారు.ఈసందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ,రోగులకు మెరుగైన వసతులు కల్పించి, చుట్టు పరిసరాల పరిశుభ్రం చేయాలన్నారు. నాణ్యమైన భోజనాన్ని అందించాలని వైద్య అధికారులకు సూచించారు. డాక్టర్స్ అందరూ అందుబాటులో ఉండాలన్నారు.ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ నితిన్ కాబ్రా, శాకాధిపతి రవీంద్ర కుమార్ , రేడియాలజిస్ట్ శారదా దేవి, ఆర్ఎంఓ శైలజ, శ్రీవిద్య ,ప్రియాంక , నిర్మల,వంశీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.నిరుపేదలకు మెరుగైన వైద్యం అందాలని జిల్లా



అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు.శుక్రవారం మెదక్ పట్టణంలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.రోగుల గదులను, వంట గదులను ,భోజన శాలను పరిశీలించారు. రోగులతో ముచ్చటించారు. వైద్య సేవలపై ఆరా తీశారు. వైద్యుల అటెండెన్స్ ను చూశారు.ఈసందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ,రోగులకు మెరుగైన వసతులు కల్పించి, చుట్టు పరిసరాల పరిశుభ్రం చేయాలన్నారు. నాణ్యమైన భోజనాన్ని అందించాలని వైద్య అధికారులకు సూచించారు. డాక్టర్స్ అందరూ అందుబాటులో ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ నితిన్ కాబ్రా, శాకాధిపతి రవీంద్ర కుమార్ , రేడియాలజిస్ట్ శారదా దేవి, ఆర్ఎంఓ శైలజ, శ్రీవిద్య ,ప్రియాంక , నిర్మల,వంశీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ నిధులతో బోర్ల ఏర్పాటు పనులకు శ్రీకారం.

**- ప్రతి వార్డుకు స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యం- సర్పంచ్ పావని నరేంద్ర గౌడ్.**



**మెదక్ టుడే జులై 31:-మెదక్ ప్రతినిధి పి. దుర్గేష్ గౌడ్ పాపన్నపేట,మండలం**

ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించి గ్రామంలో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే సంకల్పంతో పాపన్నపేట గ్రామపంచాయతీ మరో అభివృద్ధి కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. గ్రామపంచాయతీ నిధులతో సర్పంచ్ పావని నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో, వార్డు సభ్యుల సహకారంతో శుక్రవారం వార్డుల్లో మంచినీటి బోర్ల ఏర్పాటు పనులు ఘనంగా ప్రారంభమయ్యాయి.ప్రస్తుతం పనులు జరుగుతున్న వార్డులతో పాటు,మిగిలిన అన్ని ప్రాంతాల్లో కూడా దశలవారీగా బోర్ల ఏర్పాటు చేపట్టి ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందేలా చర్యలు తీసుకుంటామని సర్పంచ్ పావనినరేందర్ గౌడ్ తెలిపారు.ప్రజా సంక్షేమమే మా ప్రథమ కర్తవ్యం.ప్రతి కుటుంబానికి స్వచ్ఛమైన తాగునీరు అందే వరకు మా కృషి నిరంతరం కొనసాగుతుంది"అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉపసర్పంచ్,వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, యువకులు,గ్రామ పెద్దలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కిష్టారెడ్డిపేటలో భక్తిశ్రద్ధలతో ఏడుపాయల దుర్గమ్మ కళ్యాణ మహోత్సవం.. హాజరైన ఎమ్మెల్యే





**అమీన్ పూర్, జూలై 31:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

అమీన్ పూర్ డివిజన్ పరిధిలోని కిష్టారెడ్డిపేట గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ ఏడుపాయల దుర్గమ్మ తల్లి దేవాలయంలో శుక్రవారం నిర్వహించిన వార్షిక కళ్యాణ మహోత్సవం మరియు బోనాల వేడుకలు అత్యంత వైభవంగా జరిగావు. ఈ పవిత్ర వేడుకకు పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అమ్మవారి సన్నిధిలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజలు, ముఖ్యంగా పటాన్చెరు నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. "ప్రజలందరి ఆశీస్సులతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తున్నాము. మన సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవడం మనందరి బాధ్యత. భక్తిభావం, ఐకమత్యమే సమాజానికి శ్రీరామరక్ష. అమ్మవారి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని మనసారా కోరుకుంటున్నాను. ఆలయాల అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు మన ప్రభుత్వం, స్థానిక ప్రజాప్రతినిధులు ఎప్పుడూ ముందుంటాయి" అని తెలిపారు.కార్యక్రమానికి విచ్చేసిన భక్తులను, మహిళలను ఎమ్మెల్యే ఆప్యాయంగా పలకరించి బోనాల వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు సత్యనారాయణ, శ్రీనివాస్, దర్శన్, కుమ్మరి శాలివాహన సంఘం సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# 1950కు ఎస్ఎంఎస్ పంపి ఓటు వివరాలు తెలుసుకోండి

**- ఆగస్టు 3తో ప్రత్యేక సవరణ ప్రక్రియ ముగింపు.**
**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతిమా సింగ్**

**మెదక్,జూలై,31,(మెదక్ టుడే):(ప్రతినిధి పి. దుర్గేష్ గౌడ్ )**



ఓటు హక్కు నమోదు వివరాలను తెలుసుకోవడం ఇప్పుడు ఎంతో సులభమని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆమె మాట్లాడుతూ, ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ ఆగస్టు 3వ తేదీతో ముగియనున్నందున ఇంకా మూడు రోజుల సమయం మాత్రమే మిగిలి ఉందన్నారు.ప్రతి ఓటరు తమ ఎన్నికల గుర్తింపు కార్డు (ఇపిక్ ) నంబర్‌ను టైప్ చేసి 1950 నంబర్‌కు ఎస్ఎంఎస్ పంపడం ద్వారా తమ ఓటు నమోదు వివరాలను మొబైల్ ఫోన్‌లో సందేశం రూపంలో తెలుసుకోవచ్చని తెలిపారు.ఈ అవకాశాన్ని ప్రతి ఓటరు సద్వినియోగం చేసుకుని తమ ఓటు వివరాలను తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని, అవసరమైతే కొత్త నమోదు, పేరు, చిరునామా లేదా ఇతర వివరాల సవరణలను ఆగస్టు 3లోపు పూర్తి చేసుకోవాలని సూచించారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైన రాజ్యాంగ హక్కు అని పేర్కొన్న కలెక్టర్ ప్రతిమా సింగ్, ప్రతి అర్హులైన పౌరుడు తమ ఓటు హక్కును నమోదు చేసుకుని ఎన్నికల్లో తప్పనిసరిగా వినియోగించాలని పిలుపునిచ్చారు.

# 36 ఏళ్ల పోలీస్ సేవకు ఘన వీడ్కోలు

**- ఉద్యోగ విరమణ సహజం సేవలు**
**చిరస్మరణీయం ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు**

**మెదక్, జూలై 31 (మెదక్ టుడే ప్రతినిధి పి. దుర్గేష్ గౌడ్**

మెదక్ జిల్లా పోలీస్ శాఖలో 36 ఏళ్ల పాటు విశిష్ట సేవలందించిన ఏఎస్సై తుకారాం ఉద్యోగ విరమణ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై తుకారాంను శాలువాతో సన్మానించి, జ్ఞాపిక అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, 1992లో కానిస్టేబుల్‌గా పోలీస్ శాఖలో చేరిన తుకారాం తన 36 ఏళ్ల సుదీర్ఘ సేవా కాలంలో వివిధ పోలీస్ స్టేషన్లలో, నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లోనూ అత్యంత నిబద్ధతతో విధులు నిర్వహించారని ప్రశంసించారు.క్రమశిక్షణ, నిజాయితీతో ఎలాంటి ప్రతికూల వ్యాఖ్యలు లేకుండా సేవలందించడం అభినందనీయమన్నారు.ఉద్యోగ జీవితంలో ఉద్యోగ విరమణ సహజమే. అయితే పోలీస్ శాఖకు అందించిన సేవలు చిరస్మరణీయమైనవి. పోలీసులంతా ఒక కుటుంబం. ఉద్యోగ విరమణ అనంతరం కూడా శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది"అని ఎస్పీ పేర్కొన్నారు.రిటైర్మెంట్‌కు సంబంధించిన



అన్ని ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని, భవిష్యత్తులో ఎలాంటి అవసరం వచ్చినా పోలీస్ శాఖ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. తుకారాం ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు.ఏఎస్సై తుకారాంమాట్లాడుతూ,తన ఉద్యోగ జీవితంలో సహకరించిన ఉన్నతాధికారులు,సహచర పోలీసు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. పోలీస్ శాఖలో పనిచేసిన అనుభవాలు,సహచరులతో ఏర్పడిన అనుబంధం జీవితాంతం మధుర జ్ఞాపకంగా నిలిచిపోతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ సందీప్ రెడ్డి, పోలీసు అధికారులు, సిబ్బంది, తుకారాం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలి: భారతీయ జనతా యువ మోర్చా డిమాండ్




**పటాన్‌చెరు, జూలై 31:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా విద్యార్థులకు నిలిచిపోయిన ఫీజు రీఎంబర్స్‌మెంట్ మరియు స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో పటాన్‌చెరు అసెంబ్లీ పరిధిలో సమరభేరి మోగించారు. భారతీయ జనతా యువ మోర్చా డిమాండ్ రాష్ట్ర అధ్యక్షులు కుండే గణేష్ పిలుపు మేరకు, సంగారెడ్డి జిల్లా భారతీయ జనతా యువ మోర్చా డిమాండ్ అధ్యక్షులు బోర్ర ప్రవీణ్ యాదవ్ సూచనలతో బీరంగూడ ప్రాంతంలో విస్తృత నిరసన మరియు సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక అన్న అకాడమీ కాలేజ్, గరుడ కాలేజ్ మరియు విజన్ ఒకేషనల్ కాల?జీలను సందర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విద్యార్థుల ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ ప్రతి విద్యార్థి నుండి సంతకాలు సేకరించారు. విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం ఆడుకుంటోందని, వెంటనే బకాయిలు విడుదల చేయకపోతే భవిష్యత్తులో పోరాటాన్ని మరింత తీవ్రతరం చేస్తామని ఈ సందర్భంగా భారతీయ జనతా యువ మోర్చా డిమాండ్ నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# గీతంలో ఘనంగా అచీవర్స్ డే వేడుకలు

**- విజేతలకు నియామక పత్రాల అందజేత**






**పటాన్ చెరు, జులై 31:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, ప్రాంగణ నియామకాలు, ఉన్నత విద్యలో విద్యార్థులు సాధించిన అద్భుతమైన విజయాలను గుర్తిస్తూ, శుక్రవారం అచీవర్స్ డే 2026ను ఎంతో ఉత్సాహంగా జరుపుకుంది. వృత్తి మార్గదర్శక కేంద్రం (కెరీర్ గైడెన్స్ సెంటర్ -- సీజీసీ) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం, విద్యా నైపుణ్యం, పరిశ్రమకు సన్నద్ధత, విద్యార్థుల సంపూర్ణ అభివృద్ధి పట్ల విశ్వవిద్యాలయానికి ఉన్న బలమైన నిబద్ధతను ప్రతిబింబించింది. ఈ సందర్భంగా, 2026లో గ్రాడ్యుయేట్ అయ్యే బ్యాచ్ కు సంబంధించిన ప్రాంగణ నియామక ఫలితాలను గీతం ప్రకటించింది. జూలై 2026 నాటికి, ప్రాంగణ నియామకాలను ఎంచుకున్న 1,347 మంది విద్యార్థులలో 771 మంది (60 శాతం) ప్లేస్ మెంట్లు సాధించారు. విశ్వవిద్యాలయంలోని ఏడు స్కూళ్లలో 324 ప్రముఖ నియామక సంస్థల ద్వారా వెయ్యికి పైగా ఉద్యోగ ఆఫర్లు అందించారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ (జీఎస్బీ) 97.5 శాతం ఓవరాల్ ప్లేస్ మెంట్ రేటుతో అగ్రగామిగా నిలిచింది. ఇది అండర్ గ్రాడ్యుయేట్ స్థాయిలో వంద శాతం, పోస్టు గ్రాడ్యుయేట్ స్థాయిలో 95.8 శాతం ప్లేస్ మెంట్లను సాధించింది. గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ (జీఎస్ఏ) కూడా వంద శాతం ప్లేస్ మెంట్లను నమోదు చేసింది. స్కూల్ ఆఫ్ బిజినెస్ విద్యార్థులు 6.94 లక్షల వార్షిక ప్యాకేజీతో అత్యధిక సగటును సాధించగా, గీతం స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ 544 ఉద్యోగ ఆఫర్లతో, 443 మంది విద్యార్థుల ప్రాంగణ నియామకాలతో అగ్రస్థానంలో నిలిచింది. ఈ సీజన్ లో అత్యధికంగా 16 లక్షల రూపాయల వార్షిక జీతం ప్యాకేజీని గీతం విద్యార్థులు సాధించారు. ఈ కార్యక్రమానికి పీడబ్ల్యూసీ ఏసీ డైరెక్టర్ అండ్ చీఫ్ ఆపరేషన్స్ లీడర్ (టాక్స్) జీ.టీ. కృష్ణ చైతన్య, టీసీఎస్ ప్రాంతీయ అధిపతి (అకడమిక్ అలయన్సెస్) రిచర్డ్ కింగ్ గౌరవ అతిథులుగా హాజరయ్యారు. సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ, నిరంతర అభ్యాసం, ఆవిష్కరణ, వృత్తిపరమైన నైపుణ్యాన్ని అలవర్చుకోవాలని విద్యార్థులను వారు ప్రోత్సహించారు. విజేతలకు కెరీర్ ఫుల్ ఫిల్ మెంట్ సర్టిఫికెట్లను అందజేశారు. తొలుత, స్వాగతోపన్యాసంలో గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డి.ఎస్. రావు మాట్లాడుతూ, "గీతం విద్యా ప్రమాణాలు, కెరీర్-సిద్ధత కార్యక్రమాలపై పరిశ్రమకు ఉన్న నిరంతర విశ్వాసాన్ని ఈ ఏడాది ప్లేస్ మెంట్ సీజన్ ప్రతిబింబిస్తోంది. వెయ్యికి పైగా ఉద్యోగ ఆఫర్లు, 16 లక్షల రూపాయల వార్షిక ప్యాకేజీతో, మా విద్యార్థులు పోటీతో కూడిన ప్రపంచ ఉద్యోగ మార్కెట్ లో రాణించగల తమ సామర్థ్యాన్ని మరోసారి ప్రదర్శించారు. పరిశ్రమ భాగస్వామ్యాలను బలోపేతం చేయడానికి, మా విద్యార్థులకు మరిన్ని కెరీర్ అవకాశాలను కల్పించడానికి మేము కట్టుబడి ఉన్నాం" అని అన్నారు. విజేతలైన జి.సృజన్ (సీఎస్ఈ), డి.వీణాశ్రీ (సీఎస్ఈ-ఏఐఎంఎల్), ఇ.జె.సంఘమిత్ర (ఈఈసీఈ), నిహారిక నోముల (ఎంబీఏ), పమిశెట్టి ప్రేమ్ కుమార్ (ఎమ్మెస్సీ డేటా సైన్స్) తమ ప్లేస్ మెంట్ అనుభవాలను, విజయ గాథలను పంచుకున్నారు. తల్లిదండ్రుల తరఫున జి.సృజన్ తండ్రి ఎన్.వి. శ్రీనివాస్ స్వరూప్, విశ్వవిద్యాలయ విద్యా వ్యవస్థను, కెరీర్ మార్గదర్శకత్వాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు, అధ్యాపక సభ్యులు, విభాగాధిపతులు, విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు తదితరులు హాజరయ్యారు. వీరిలో డాక్టర్ రమేష్ వడ్డి, ప్రొఫెసర్ జి.శివకుమార్, డాక్టర్ దివ్య కీర్తి గుప్తా, డాక్టర్ మోతహర్ రెజా, డాక్టర్ బందన్ కుమార్ మిశ్రా, డాక్టర్ శామ్యూల్ థరు, కెరీర్ గైడెన్స్ సెంటర్ సీనియర్ డైరెక్టర్ డాక్టర్ ఎడ్విన్ ఆంథోనీ, డైరెక్టర్ డాక్టర్ కె.మమత కూడా ఉన్నారు.

# ఆగస్టు 1 నుంచి మూడు నెలల రేషన్ బియ్యం ఒకేసారి పంపిణీ

**- రేషన్ కార్డుల ఈకేవైసీ గడువు ఆగస్టు 31 వరకు పొడిగింపు**



**మెదక్, జూలై 31 (మెదక్ టుడే ప్రతినిధి పి. దుర్గేష్ గౌడ్ )**
మెదక్ జిల్లా పరిధిలోని అన్ని రేషన్ కార్డుదారులు ప్రభుత్వం అందిస్తున్న ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్--2026 నెలలకు సంబంధించిన మూడు నెలల బియ్యం కోటాను ఆగస్టు 1 నుంచి తమ సమీప ఫెయిర్ ప్రైస్ షాపుల (ఎఫ్ సి ఎస్) ద్వారా ఒకేసారి పొందాలని జిల్లా సివిల్ సప్లై అధికారి నిత్యానంద తెలిపారు. అలాగే రేషన్ కార్డులోని ప్రతి కుటుంబ సభ్యునికి ఆగస్టు 31లోపు ఈ కేవైసీ తప్పనిసరిగా పూర్తి చేయించాలని సూచించారు. చిన్నారుల ఈ కేవైసీ ను ఐరిస్ డివైస్ ద్వారా సులభంగా నమోదు చేయవచ్చన్నారు. ఎఫ్ పి ఎస్ డీలర్లు నిర్ణీత సమయానికి దుకాణాలు తెరిచి మూడు నెలల బియ్యాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంపిణీ చేయాలని, ఈ కేవైసీ పెండింగ్‌లో ఉన్న ప్రతి లబ్ధిదారునికి సమాచారం అందించి 100 శాతం ఈకేవైసీ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల్లో మైక్ అనౌన్స్‌మెంట్‌ల ద్వారా మూడు నెలల రేషన్ పంపిణీ, ఈకేవైసీవ పై విస్తృత ప్రచారం నిర్వహించాలని, బియ్యం పంపిణీతో పాటు ఈ కేవైసీ ప్రక్రియను సమాంతరంగా నిర్వహించి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సేవలు అందించాలని జిల్లా సివిల్ సప్లై అధికారి నిత్యానంద శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

# బాల కార్మికుల నిర్మూలనే లక్ష్యం..

**- ఆపరేషన్ ముస్కాన్‌లో 112 మంది బాలల రక్షణ 75 కేసులు నమోదు..**
**- బాల కార్మికులను పనిలో పెట్టుకునే వారిపై కఠిన చర్యలు**
**- అన్ని శాఖల సమన్వయంతో విజయవంతమైన ఆపరేషన్ ముస్కాన్:**
**- అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఐపీఎస్**




**మెదక్,జూలై,31,(మెదక్ టుడే ప్రతినిధి పి. దుర్గేష్ గౌడ్**
బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు మెదక్ జిల్లా పోలీస్ శాఖ అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో సమర్థవంతంగా పనిచేస్తోందని అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఐపీఎస్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా జూలై 1 నుంచి నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 112 మంది బాలలను రక్షించి, వారి తల్లిదండ్రులు లేదా సంరక్షణ కేంద్రాలకు అప్పగించినట్లు వెల్లడించారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్ ముగింపు సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, హోటళ్లు, ఇటుక బట్టీలు, నిర్మాణ ప్రాంతాలు, వ్యాపార సముదాయాలు తదితర ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించి బాల కార్మికులను గుర్తించి రక్షించినట్లు తెలిపారు. రక్షించిన బాలలను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సీడబ్ల్యూసీ) ముందు హాజరుపరిచి, కౌన్సిలింగ్ అనంతరం తల్లిదండ్రులు లేదా సంరక్షణ కేంద్రాలకు అప్పగించినట్లు చెప్పారు. బాల కార్మికులను పనిలో ఉంచుకున్న యజమానులపై 75 కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. పిల్లలు పనుల్లో కాకుండా పాఠశాలల్లో ఉండేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగావ్యవహరించాలని, బాల కార్మికులను పనిలో పెట్టుకోవడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. పోలీస్ శాఖతో పాటు కార్మిక, విద్య, మహిళా శిశు సంక్షేమ, వైద్య ఆరోగ్య, రెవెన్యూ శాఖల సమిష్టి కృషితో ఆపరేషన్ ముస్కాన్ విజయవంతమైందని పేర్కొన్నారు. బాలల బంగారు భవిష్యత్తు కోసం ఇటువంటి చర్యలు నిరంతరంకొనసాగుతాయని అదనపు ఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో సీఐ రాజశేఖర్ రెడ్డి, సీడబ్ల్యూసీ సభ్యుడు ఉప్పలయ్య, డాక్టర్ నవ్య, డీసీపీయూ ఇన్‌చార్జి నాగరాజు, ఏఎల్ఓ కమరుద్దీన్, సత్యేంద్ర ప్రసాద్, మిషన్ ఎన్జీవో ప్రతినిధులు, ఆపరేషన్ ముస్కాన్ బృంద సభ్యులు పాల్గొన్నారు.

# వృద్ధురాలి హత్య కేసులో దంపతులకు జీవిత ఖైదు

**రూ.14వేల జరిమానా విధింపు -- దర్యాప్తు అధికారులను అభినందించినఎస్పీ**




**మెదక్ టుడే జులై 31:-మెదక్,జిల్లా ప్రతినిధి పి. దుర్గేష్ గౌడ్**
వృద్ధురాలిని హత్య చేసి రూ.4 లక్షల నగదును అపహరించిన కేసులో నిందితులైన బి. కీరాజీ (36), జక్కుల చంద్రకళ (34)లకు మెదక్ జిల్లా ప్రధాన న్యాయస్థానం జీవిత ఖైదుతో పాటు ఒక్కొక్కరికి రూ.7 వేల చొప్పున మొత్తం రూ.14 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది.
జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం, 2020 అక్టోబర్ 11న ఆర్థిక ఇబ్బందుల కారణంగా చంద్రకళ తల్లి రాధను హత్య చేసి ఆమె వద్ద ఉన్న రూ.4 లక్షల నగదును నిందితులుఅపహరించారు. దర్యాప్తులో నేరం రుజువుకావడంతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. నీలిమ జీవిత ఖైదు శిక్ష విధించారు. ఈ కేసులో సమగ్ర దర్యాప్తు నిర్వహించిన దర్యాప్తు అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ టి. వెంకటేశ్, కోర్టు లైజనింగ్ అధికారులు, పోలీసు సిబ్బంది కృషిని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు అభినందించారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు-ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస

**- నిబంధనలు హైవే హోటళ్లు రోడ్డు భద్రతా కేంద్రాలుగా మారాలి: మెదక్ ఎస్పీ**

**- మెదక్,జూలై,31,(మెదక్ టుడే ప్రతినిధి పి. దుర్గేష్ గౌడ్ )**




మెదక్ జిల్లాలో శాంతిభద్రతల పరిరక్ష కోసం ఆగస్టు 1 నుంచి 31వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్--1861లోని సెక్షన్లు 30, 30(ఎ) అమలులో ఉంటాయని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ఈ కాలంలో పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, బహిరంగ సభలు, సమావేశాలు నిర్వహించడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. ప్రజా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే చర్యలు, శాంతిభద్రతలకు భంగం కలిగించే చట్టవ్యతిరేక కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించి అశాంతి సృష్టించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసు శాఖకు పూర్తి సహకారం అందించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# మహిళల భద్రతే లక్ష్యం.. జూలైలో 77 మందికి కౌన్సెలింగ్, 9 మందిపై కేసులు




**మెదక్ టుడే జూలై 31:మెదక్ జిల్లా ప్రతినిధి పి. దుర్గేష్ గౌడ్**
మహిళలు, బాలికల భద్రతకు మెదక్ జిల్లా పోలీస్ శాఖ ప్రాధాన్యం ఇస్తోందని ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ తెలిపారు. జూలై నెలలో షీ టీం ప్రత్యేక తనిఖీల్లో 77 మందికి కౌన్సెలింగ్ నిర్వహించగా, 9 మందిపై ఈ-పెట్టీ కేసులు నమోదు చేశారు. అలాగే జిల్లా వ్యాప్తంగా 46 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణపై అవగాహన కల్పించారు. వేధింపులకు గురైతే భయపడకుండా వెంటనే షీ టీం లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని ఎస్పీ సూచించారు.

# హైవే హోటళ్లు రోడ్డు భద్రతా కేంద్రాలుగా మారాలి: మెదక్ ఎస్పీ

**హైవే హోటళ్లు రోడ్డు భద్రతా కేంద్రాలుగా మారాలి: మెదక్ ఎస్పీ**






**మెదక్,జూలై,31,(మెదక్ టుడే ప్రతినిధి పి. దుర్గేష్ గౌడ్ )**
రోడ్డు ప్రమాదాల నివారణలో హైవే వెంబడి ఉన్న హోటళ్లు, ధాబాలు కీలక పాత్ర పోషించాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు అన్నారు. గోల్డెన్ అవర్‌లో బాధితులను వెంటనే 100, 112 లేదా 108కు సమాచారం ఇచ్చి ఆసుపత్రికి తరలిస్తే ప్రాణాలు కాపాడవచ్చని సూచించారు. అలసిపోయిన డ్రైవర్లను విశ్రాంతి తీసుకునేలా ప్రోత్సహించాలని, హోటళ్లలో సీసీటీవీలు, పార్కింగ్ సౌకర్యం కల్పించడంతో పాటు మహిళల భద్రత, అనుమానాస్పద కార్యకలాపాలపై అప్రమత్తంగా ఉండాలని హైవే హోటళ్ల యాజమాన్యానికి సూచించారు. సమావేశంలో అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఇతర అధికారులు, హోటల్ యాజమానులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డు ఈ-కేవైసీ గడువు పొడిగింపు - ఆగస్టు 31 వరకు ఛాన్స్




**హైదరాబాద్ :** జాతీయ ఆహార భద్రత చట్టం కింది రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం తీపి కబురు తెలిపింది. రాష్ట్రంలో రేషన్ కార్డుల ఈ-కేవైసీ గడువు నేటితో ముగియనుండగా, దాన్ని ఆగస్టు 31 వరకు పొడిగించింది. రాష్ట్రంలో నిర్వ హిస్తున్న ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియ, ఆగస్టుతో పాటు సెప్టెంబరు, అక్టోబరు నెలలకు సంబంధించిన ప్రజా పంపిణీకి రంగం సిద్ధమైన దృష్ట్యా ఈ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు అన్ని జిల్లాల పౌర సరఫరాల శాఖ అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. తాజా నిర్ణయం రీత్యా అర్హులైన ప్రతి ఆహార భద్రత కార్డుదారులు రేపటి నుంచి ఆగస్టు 31వ తేదీ వరకు రేషన్? ఈ-కేవైసీ పూర్తి చేసుకోవడంతో పాటు మూడు నెలల రేషన్ సరకులు పొందవచ్చు.జీహెచ్ఎంసీ పరిధిలో అత్యధిక లబ్ధిదారులు : గ్రామాలు, పట్టణాలు, నగరాల్లో క్షేత్రస్థాయిలో లబ్ధిదారులు పోర్టబిలిటీ సౌకర్యం ఉపయోగించుకోవడం ద్వారా తమకు అను కూలమైన చౌక ధరల దుకాణం నుంచి రేషన్ పొందవచ్చు. రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డుల సంఖ్య ఒక కోటి 6 వేలు ఉండగా లబ్ధిదారుల సంఖ్య 3,42,50,110 వరకు ఉన్నారు. ఇది దృష్టిలో పెట్టుకుని లబ్ధిదారులకు 2.15 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం సజావుగా పంపిణీ చేసేందుకు జిల్లాల అధికా రయంత్రాంగం పూర్తి స్థాయి ఏర్పాట్లు చేసింది. ప్రత్యేకించి ఒక్క జీహెచ్ఎంసీ పరిధిలోనే 15,97,303 రేషన్ కార్డులు ఉండగా 58,57,058 మంది లబ్ధిదారులు నమోదై ఉన్నారు.రంగారెడ్డి జిల్లాల్లో ఇంకా 65 శాతమే పూర్తి : జీహెచ్ఎంసీ పరిధిలో ఇంకా 20 శాతం కార్డుదారులు ఈ-కేవైసీ చేయించుకోలేదు. రంగారెడ్డి జిల్లాలో 6,75,864 లబ్ధిదారుల కుగాను 23,04,980 మంది సభ్యులు నమోదై ఉన్నారు. ఇప్పటి వరకూ రంగారెడ్డి జిల్లాల్లో కూడా 35 శాతం ఈ-కేవీసీ ప్రక్రియ పూర్తి కాలేదు. ఈ నేపథ్యంలో రేపటి నుంచి పంపిణీ చేసేందుకు హైదరాబాద్ జిల్లాలో 8,43,607 ఆహార భద్రత కార్డుదారులకు ప్రభుత్వం 59,602,822 మెట్రిక్ టన్నుల బియ్యంతో పాటు 7,279,513 మెట్రిక్ టన్నుల గోధుమ లు కేటాయించింది.వీలైనంత త్వరగా సరకులు తీసుకోవాలి : రేషన్ ద్వారా లబ్ధిదా రులకు బియ్యం ఉచితంగా గోధుమలు కిలోకు రూ.7 చొప్పున అందిస్తున్నారు. 653 చౌక ధర ల దుకాణాల ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేయనున్నట్లు హైదరాబాద్ జిల్లా పౌం సరఫరాల అధికారి శ్రీనివాస్ వెల్లడించారు. తెలంగాణలో అన్ని జిల్లాల్లో అర్హులైన ఆహార భద్రత కార్డుదారులు ఆగస్టు 1 నుంచి 31వ తేదీ వరకు తమ మూడు నెలల రేషన్ పొం దవచ్చు. నెల మొత్తం సాగనున్నందున ఇక చివరి రోజుల్లో కార్డుదారుల రద్దీ నివారిం చేందుకు వీలైనంత వరకు త్వరగా రేషన్ సరకులు తీసుకోవాలని పౌరసరఫరాల శాఖ లబ్ధిదారులకు సూచించింది.లబ్ధిదారులు అవకా శాన్ని వినియోగించుకోవాలి : రేషన్ ఈ-కేవైసీ గడువు సమీపిస్తున్న క్రమంలో రద్దీ నుంచి అధిగమించేందుకు సమాయత్తమవుతున్నారు. దీని కోసం అధిక శాతం చౌక ధరల దుకాణాల్లో ముందస్తుగా టోకెన్లు జారీ చేసి డీలర్లు రేషన్ పంపిణీకు బియ్యం ఉచితంగా గోధుమలు కిలోకు పిణీ చేసేందుకు ఇప్పటికే చర్యలు తీసుకుంటున్నారు. వాతావరణ మార్పుల నేపథ్యంలో ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలు, సర్? ప్రక్రియ సజావుగా సాగేందుకు ఈ-కేవైసీ పూర్తి చేసుకునే గడువు ఆగస్టు 31వ తేదీ వరకు పొడగించినట్లు ప్రభుత్వం తెలిపింది. ఇంకా ఈ-కేవీసీ పూర్తి చేయని లబ్ధిదారులు ఈ అవకాశం వినియోగించుకుని తమ బయోమెట్రిక్ తప్పనిసరిగా చేయించు కోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# టామ్‌కాం సేవలను మరింతగా బలోపేతం చేయా




**హైదరాబాద్, జులై 31 :** తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ టామ్‌కాం సేవలను మరింతగా బలోపేతం చేయాలని రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి () ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు టామ్‌కాంకు కొత్త బాధ్యతలు అప్పగిస్తున్నట్లు ప్రకటించారు. పాస్‌పోర్టు నుంచి ఉద్యోగం వరకు సేవలు అందజేయాలని సూచించారు.విదేశీ ఉద్యోగాల కోసం ఒప్పందాలు..విదేశీ ఉద్యోగాల కోసం టామ్‌కాం -- మ్యాన్‌పవర్ కంపెనీలతో ఒప్పం దాలు చేసుకున్నట్లు తెలిపారు. ఈరోజు (శుక్రవారం) మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో ఉపాధి, నైపుణ్యాలపై శక్తి శాఖ అధికారులతో సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు పలు అంశాలపై కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సమీక్షకు కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, ఉన్నతాధికారులు హాజరయ్యారు.విదేశాలకు వెళ్లే కార్మికుల పూర్తి వివరాలు నమోదు చేయాలి..విదేశాలకు వెళ్లే కార్మికుల పూర్తి వివరాలను నమోదు చేయాలని సీఎం మార్గనిర్దేశం చేశారు. టామ్‌కాంకు మాజీ ఐఎఫ్ఎస్ అధికారిని సీఈవోగా నియమిస్తామని అన్నారు. డ్రైవింగ్, విదేశీ ఉద్యోగాలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. జర్మన్, జపనీస్, కొరియన్ సహా విదేశీ భాషలకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేస్తామని వెల్లడించారుస్కాలర్‌షిప్‌లపై అధ్యయనం చేయాలి..బ్లూ కాలర్ ఉద్యోగ శిక్షణార్థులకు స్కాలర్‌షిప్‌లపై అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. ఇంజినీరింగ్, ఐటీఐ, పాలిటెక్నిక్ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ఏటీసీల్లో ఈవీ సర్వీసింగ్, కోర్సులు ప్రవేశపెడతామని చెప్పుకొచ్చారు.

# హెల్త్ కేర్ ట్రస్ట్ నిధుల సద్వినియోగంపై తెలంగాణ సీఎస్ కీలక ఆదేశాలు



**హైదరాబాద్, జులై 31 :** రాష్ట్ర ఉద్యోగుల హెల్త్ కేర్ ట్రస్ట్‌పై తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ (శుక్రవారం) సచివాల యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. హెల్త్ కేర్ ట్రస్ట్ నిధుల సద్వినియోగంపై సంబంధిత అధికారులకు సీఎస్ దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో పలు అశాలపై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని మరింత బలోపేతం చేయాలని మార్గనిర్దేశం చేశారు. చికిత్స ప్యాకేజీ రేట్లపై సమగ్ర సమీక్ష జరపాలని ఆదేశించారు. ఎగ్జిక్యూటివ్ కమిటీ, సబ్ కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఆయా ఆస్పత్రుల సేవల నాణ్యతపై నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు స్పష్టం చేశారు.అత్యవసర వైద్య సేవలకు ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలని సీఎస్ సంజయ్ జాజు మార్గనిర్దేశం చేశారు. 24 గంటల హెల్ప్ సిస్టమ్, వేగవంతమైన అనుమతి ప్రక్రియను చేపట్టాలని సూచించారు. ఉద్యోగులు, పెన్షనర్లకు ఆలస్యం లేకుండా వెంటనే వైద్య సహాయం అందజేయాలని ఆదేశించారు. పారదర్శకంగా, సమర్థవంతం గా ఈ ట్రస్ట్‌ను నిర్వహించాలని సీఎస్ సంజయ్ జాజు సూచించారు.

# పెద్ది ఇక లేరు - నర్సంపేట మాజీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కన్నుమూత



**నర్సంపేట:** తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే (నర్సంపేట) పెద్ది సుదర్శన్ రెడ్డి కన్నుమూశారు. గురువారం అర్ధరాత్రి 12 గంటల 51 నిమిషాలకు తుది శ్వాస విడిచినట్లు యశోద ఆస్పత్రి వైద్యులు ప్రకటించారు. పెద్ది మృతితో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నం టాయి. బీఆర్ఎస్ నేతలు ఆయన భౌతిక కాయానికి ఆస్పత్రిలో నివాళి అర్పిం చారు. స్వగ్రామం నల్లబెల్లిలో ఇవాళ పెద్ది సుదర్శన్ రెడ్డి అంత్యక్రియలు జరగనున్నాయి. హనుమకొండకు పెద్ది భౌతిక కాయం : 'పెద్ది సుదర్శన్ రెడ్డి ఇకలేరు' అనే వార్త బీఆర్ఎస్ శ్రేణుల గుండె బరువెక్కిస్తుంది. ఈ నెల 26న ఉదయం హనుమకొండలో ఆయనకు ఛాతీలో నొప్పి రావటంతో స్థానికంగా రోహిణి ఆసుపత్రికి తరలించారు. వైద్యులు కార్డియాక్ అరెస్ట్‌గా గుర్తించారు. గంట సేపు శ్రమించి తొమ్మిదిసార్లు సీపీఆర్ చేశాక కొంత ఫలితం కనిపించడంతో మెరుగైన చికిత్స కోసం సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రికి తరలించారు.అక్కడ వైద్యులు ఆయనకు వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందించారు. 5 రోజులు మృత్యువుతో పోరాడిన పెద్ది సుదర్శన్ రెడ్డి శుక్రవారం కన్నుమూశారు. పెద్ది మరణంతో ఆయన కుటుంబసభ్యుల రోదనలు మిన్నంటాయి. మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్ సహా పలువురు బీఆర్?ఎస్ నేతలు ఆస్పత్రికి చేరుకున్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి భౌతిక కాయానికి నివాళి అర్పించారు. పెద్ది భౌతిక కాయాన్ని హనుమకొండకు తరలించారు. సుదర్శన్ రెడ్డికి భార్య స్వప్న, పిల్లలు నిదర్శన్? రెడ్డి, ధర్మిష్ట ఉన్నారు.అంచెలంచెలుగా ఎదిగిన పెద్ది : 1974 ఆగస్టు 6న ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నల్లబెల్లిలో రైతు కుటుంబంలో జన్మిం చిన సుదర్శన్ రెడ్డి రాజకీయాల్లో అంచెల ంచెలుగా ఎదిగారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఆయన, 2014లో నర్సంపేట నుంచి బీఆర్ఎస్ తం పున ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి పాల య్యారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాతే పెళ్లి చేసుకుంటానని ప్రతిజ్ఞ చేసి రాష్ట్రం సిద్ధించిన తరువాతే 2017లో లక్ష్మీ ప్రసన్న(స్వప్న)ను వివాహమాడారు. 2016లో తెలంగాణ సివిల్ సప్లయ్స్? కార్పొరేషన్ ఛైర్మన్‌గా పని చేశారు. 2018లో నర్సంపేట నుంచి బీఆర్?ఎస్? ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2023లో ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి చవి చూశారు. పెద్ది అంత్యక్రియలు ఈరోజు సాయంత్రం ఆయన స్వగ్రామం నల్లబెల్లిలో నిర్వహించనున్నారు.పెద్ది సుదర్శన్? రెడ్డి ప్రస్థానం :1974 ఆగస్టు 6న ఉమ్మడి వరంగల్ జిల్లా నల్లబెల్లిలో సుదర్శన్ రెడ్డి జననంవిద్యార్థి రాజకీయాల్లో క్రియాశీలంగా ఉన్న పెద్ది సుదర్శన్ రెడ్డికాంగ్రెస్ పార్టీలోనూ పని చేసిన పెద్ది సుదర్శన్ రెడ్డి2001లో అప్పటి టీఆర్ఎస్ పార్టీలో చేరిన పెద్ది సుదర్శన్ రెడ్డి2001లో దుగ్గొండి నుంచి జడ్పీటీసీగా ఎన్నికైన పెద్ది సుదర్శన్ రెడ్డికేసీఆర్‌తో తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న సుదర్శన్ రెడ్డికేసీఆర్‌కు నమ్మకస్తుడిగా ఉన్న పెద్ది సుదర్శన్ రెడ్డిటీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్‌గా పని చేసిన పెద్ది సుదర్శన్ రెడ్డిచాలా కాలం ఉమ్మడి వరంగల్ టీఆర్ఎస్ అధ్యక్షుడిగా పని చేసిన సుదర్శన్ రెడ్డిటీఆర్ఎస్ పొలిట్ బ్యూరో సభ్యుడిగా సుదర్శన్ రెడ్డి బాధ్యతలు2014లో నర్సంపేట నుంచి అసెంబ్లీకి పోటీ చేసి ఓటమి పాలైన సుదర్శన్ రెడ్డి2016 నుంచి రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ఛైర్మన్‌గా సుదర్శన్ బాధ్యతలు2018లో నర్సంపేట నుంచి మొదటిసారి అసెంబ్లీకి ఎన్నికైన సుదర్శన్ రెడ్డి2023లో మూడోసారి నర్సంపేట నుంచి పోటీ చేసి సుదర్శన్ రెడ్డి ఓటమి

# భద్రాచలం వద్ద 43 అడుగులకు చేరిన గోదావరి నీటిమట్టం



**హైదరాబాద్ :**ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీటితో భద్రాచలం వద్ద గోదావరి నదిలో నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. ఈ ఉదయం 8 గంటలకు 40.2 అడుగులకు చేరిన గోదావరి, 10 గంటల వరకు 43 అడుగులకు చేరి ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. దీంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదల వల్ల నీటి మట్టం మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.శబరి నది ప్రవాహంతో గోదావరికి పోటు : గోదావరి నీటి మట్టం పెరగడంతో స్నాన ఘాట్? ప్రాంతం వద్ద చాలా మెట్లు, విద్యుత్? స్తంభాలు వరద నీటిలో మునిగాయి. కల్యాణ కట్ట వరకు వరద నీరు చేరింది. గోదావరి దిగువన ఉన్న శబరి నది ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. శబరి పోటు ఉండటం వల్ల దిగువ ప్రాంతానికి వెళ్లే నీరు నెమ్మదిగా ప్రవహిస్తోంది. ఫలితంగా భద్రాచలం వద్ద వరద నీరు పెరుగుతోంది.

తెలంగాణలోని పలు జలశయాల్లో నీటి మట్టాలు ఇలా :

ఎస్సారెస్పీ ప్రాజెక్టు :

శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి 74,950 క్యూసెక్కుల ప్రవాహం

శ్రీరాంసాగర్ పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 80.5 టీఎంసీలు

శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో ప్రస్తుత నీటినిల్వ 21.7 టీఎంసీలు

శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1,091 అడుగులు

శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ప్రస్తుత నీటిమట్టం 1,069 అడుగులు

నిజాం సాగర్ ప్రాజెక్టు :

కామారెడ్డి: నిజాంసాగర్ ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 4,530 క్యూసెక్కులు

నిజాంసాగర్ పూర్తిస్థాయి సామర్థ్యం 17.8 టీఎంసీలు

నిజాంసాగర్ ప్రాజెక్టులో ప్రస్తుతం నీటినిల్వ 7.8 టీఎంసీలు

ఎల్లంపల్లి ప్రాజెక్టు :

పెద్దపల్లి జిల్లా : ఎల్లంపల్లి ప్రాజెక్టుకు భారీగా వరద ప్రవాహం

శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో 4.49 లక్షల క్యూసెక్కులు

శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు 30 గేట్లు ఎత్తిన అధికారులు

ఎల్లంపల్లి ప్రాజెక్టు మొత్తం ఔట్‌ఫ్లో 4,64,645 క్యూసెక్కులు

ఎల్లంపల్లి ప్రాజెక్టులో ప్రస్తుతం నీటి నిల్వ 19.64 టీఎంసీలు

ఎల్లంపల్లి ప్రాజెక్టు పూర్తిస్థాయి సామర్థ్యం 20.17 టీఎంసీలు

జూరాల ప్రాజెక్టుజూరాల జలాశయానికి ఇన్‌ఫ్లో లక్ష క్యూసెక్కులు

జూరాల ప్రాజెక్టు పూర్తి నీటిమట్టం 318.51 మీటర్లు

జూరాల ప్రాజెక్టు ప్రస్తుత నీటిమట్టం 317.59 మీటర్లు

జూరాల ప్రాజెక్టు పూర్తి నీటినిల్వ 9.65 టీఎంసీలు


జూరాల ప్రాజెక్టు ప్రస్తుత నీటినిల్వ 7.81 టీఎంసీలు

జూరాల నుంచి శ్రీశైలం ప్రాజెక్టుకు 1.5 లక్షల క్యూసెక్కులు

భూపాలపల్లి: కాళేశ్వరం త్రివేణి సంగమంలో జలకళ

కాళేశ్వరం త్రివేణీ సంగమం వద్ద 9.93 మీటర్లకు చేరిన ఎగువన కురుస్తున్న వర్షాలతో గోదావరి, ప్రాణహిత నదుల సరస్వతి పుష్కర్‌ఘాట్ మెట్ల పైనుంచి ప్రవహిస్తున్న నదులు

# ఆగస్టు 3.. 'సర్'కు ఆఖరు తేదీ




**సిద్దిపేట:** ఓటర్ల ప్రాథమిక హక్కును తేల్చే సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ఇప్పుడు చివరి ఘట్టానికి చేరింది. మరో నాలుగు రోజుల్లో గడువు ముగియనుండగా, జిల్లాలో ఇంకా 1.15 లక్షల మంది ఓటర్ల భవితవ్యం ఆన్‌లైన్ కాకుండా కాగితాలకే పరిమితమై ఉంది. ఇప్పటివరకు 87.67 శాతం డిజిటలైజేషన్ పూర్తయినప్పటికీ... పట్టణ ఓటర్ల నిర్లక్ష్యం, రెండు చోట్ల ఓట్లు ఉన్నవారి దోబూచులాట బీఎల్‌వోలను తీవ్ర ఒత్తిడిలోకి నెడుతోంది. చివరి నిమిషంలో సర్వర్లు మొరాయించే ప్రమాదం ఉన్నందున, ఇప్పుడే స్పందించకపోతే రేపటి జాబితాలో ఓటరుగా పేరు మాయమైనా ఆశ్చర్యం లేదు!జూన్ 25న ప్రారంభమైన సర్ ప్రక్రియకు పెంచిన గడువు మరో నాలుగు రోజుల్లో, అంటే ఆగస్టు 3వ తేదీతో పూర్తికానుంది. జిల్లా వ్యాప్తంగా మొత్తం 9,92,967 మంది ఓటర్లు ఉండగా, గురువారం నాటికి 8,70,509 ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పూర్తయింది. దీంతో జిల్లాలో నమోదు ప్రక్రియ 87.67 శాతానికి చేరింది. అయితే ఇంకా 1,15,664 ఫారాలను ఆన్‌లైన్ చేయాల్సి ఉండటంతో, నిర్ణీత సమయంలోగా లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు అధికారులు, బీఎల్‌వోలు శ్రమిస్తున్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో సీబీఐ అధికారుల విస్తృత సోదాలు

**హైదరాబాద్, అమరావతి, జులై 31:** తెలుగు రాష్ట్రాల్లో సీబీఐ అధికారులు విస్తృత సోదాలు నిర్వహించారు. పది ప్రాంతాల్లో ఈ సోదాలు కొనసాగుతున్నాయి. ఎన్‌సీఎస్ షుగర్స్ లిమిటెడ్ కంపెనీతో పాటు డైరెక్టర్లకు సంబంధించిన పలు ప్రాంతాల్లోని ఆస్తులపై సోదాలు చేస్తున్నారు. చెన్నైలోని పంజాబ్ నేషనల్ బ్యాంక్ నుంచి రుణం తీర్చుకొని ఎన్సీఎస్ కంపెనీ నిర్వాహకులు ఎగ్గొట్టినట్లు అధికారులు తెలిపారు.రూ.105 కోట్ల రుణం తీసుకొని ఎన్సీఎస్ షుగర్ కంపెనీ తిరిగి చెల్లించలేదని సీబీఐ అధికారులు వెల్లడించారు. హైదరాబాద్, విజయనగరం, కాకినాడల్లోని పది ప్రాంతాల్లో ఏకకాలంలో ఈ సోదాలు జరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. నకిలీ పత్రాలను అసలైనవిగా బ్యాంకుకు సమర్పించి ఎన్సీఎస్ కంపెనీ నిర్వాహకులు రుణ సదుపాయాలు పొందారని తెలిపారు. ఈ తనిఖీల్లో కీలక పత్రాలు, డిజిటల్ ఆధారాలను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.

# రంగనాథ్‌ను త్వరగా బదిలీ చేయండి




**హైదరాబాద్ :** హైడ్రా, శాంతాశ్రీరామ్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ కేసులో హైకోర్టు ఉత్వర్వులు ఎట్టకేలకు వెలువడ్డాయి. హైడ్రా కమిషనర్ కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించారన్నది సుస్పష్టమని హైకోర్టు తెలిపింది. వివాదాస్పద ఆస్తిలోకి యంత్రాలు, సిబ్బందితో వెళ్లటం చట్టవిరుద్ధమన్న రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం, రంగనాథ్‌ను వీలైనంత త్వరగా బదిలీ చేయాలని సీఎస్‌కు సూచించింది.ఇందుకు తాతా మోహన్‌రావు కేసులో సుప్రీంకోర్టు ఉత్తర్వులను రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఉదహరించింది. చట్టబద్ధపాలన మాత్రమే కొనసాగాలని, వ్యక్తుల పాలన కాదని కోర్టు స్పష్టం చేసింది. వ్యక్తుల ఆధిపత్యం పెరిగితే ప్రజాస్వామ్యానికి మరణశాసనం అవుతుందని, వ్యక్తి ఆధిపత్యం పెరిగిందనేందుకు ఇదొక ఉదాహరణ అని హైకోర్టు అభిప్రాయం వ్యక్తం చేసింది.ఇదీ కేసు నేపథ్యం : లోతుకుంటలోని సర్వే నెంబర్లు- 1, 2లలో ఉన్న నలభై ఎకరాల భూములు శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ స్వాధీనంలో ఉన్నాయి. ఈ భూముల్లో హైడ్రా జోక్యం చేసుకొని ఫెన్సింగ్ వేసిందని, హైకోర్టు ఉత్తర్వులున్నప్పటికీ లెక్కచేయకుండా హైడ్రా వ్యవహరిస్తోందని శాంతాశ్రీరామ్ కంపెనీ కొద్దిరోజుల క్రితం కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసింది. 40 ఎకరాల భూమి శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీకే చెందుతుందని న్యాయస్థానం ఉత్తర్వులున్నప్పటికీ హైడ్రా అధికారులు ఫెన్సింగ్ వేశారని కోర్టుకు తెలిపింది. పలుమార్లు కోర్టు ధిక్కరణకు పాల్పడుతుండటంతో హైడ్రా కమిషనర్ రంగనాథ్?పై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. అతడిని ఆ హోదా నుంచి తప్పించాలని సీఎస్?ను ఆదేశించింది.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..